# కొమురం భీమ్ విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి



2 లో..

కొమురం భీమ్ విగ్రహాన్ని ఆవిష్కరించి పూలమాల వేస్తున్న మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*

మండల కేంద్రంలో నూతనంగా నిర్మించి ఏర్పాటుచేసిన గోండు వీరుడు తెలంగాణ సాయుధ పోరాట యోధుడు కొమురంభీమ్ విగ్రహాన్ని సోమవారం రోజు మంత్రి ఇంద్ర కరణ్‌రెడ్డి ఆవిష్కరించారు. విగ్రహావిష్కరణ అనంతరం మంత్రి మాట్లాడుతూ జల్ జంగల్ జమీన్ కోసం భీమ్ ఎంతో పోరాటం చేశాడని, ముఖ్య మంత్రి కేసీఆర్ నాయకత్వంలో ఆదివాసిలకు జల్ జంగల్ జమీన్ ఈ మూడు పూర్తవుతున్నాయని తెలిపారు.


# ఆదిలాబాద్ వార్త



ఆదిలాబాద్, మంచిర్యాల, అసిఫాబాద్, నిర్మల్,

మంగళవారం 04, జులై 2023 | 8 పేజీలు


## డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్లను ప్రారంభించిన

# మంత్రి అల్లోల



2లో...

● డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్లను ప్రారంభిస్తున్న మంత్రి, కలెక్టర్, ఇతర అధికారులు

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*

సోన్ మండలంలోని పాక్‌పట్ల గ్రామంలో నిర్మించిన డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్లను సోమవారం రోజు రాష్ట్ర మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి జిల్లా పాలనాధికారితో కలిసి ప్రారంభించి, లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పాక్‌పట్ల గ్రామంలో మొత్తం 50 డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్లను ఒక్కొక్క ఇంటికి 5 లక్షల 4 వేల రూపాయల ఖర్చుతఓ నిర్మించి, ఇళ్లులేని నిరుపేదలకు అందించామని, రానున్నది వర్షాకాలం కాబట్టి ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉంటుందని అన్నారు. సీసీ రోడ్లు, తాగునీరు, విద్యుత్‌వంటి సౌకర్యాలు గ్రామ పంచాయతీ తరపున 3 లక్షలకు పైగా వెచ్చించి సదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు.

గ్రామంలో డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్లు నిర్మించడానికి ప్రభుత్వం స్థలం లేకపోతే దాతలు ముందుకొచ్చి వారి సొంత భూములను దానం చేసినందుకు కృతజ్ఞతలు తెఇలపారు. ఈ డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్ల పట్టా పత్రం మహిళల పేరుమీదే ఉంటుందని, ఈ ఇళ్లను అమ్మడానికి, కొనడానికి ఎవరికి ఏ విధమైన అధికారాలు లేవని, లోన్ల కోసం, అప్పుల కోసం వీటిని ప్రైవేటు వ్యక్తులకు ఇవ్వొద్దని సూచించారు.






# ప్రభుత్వ విప్

వివరాలు 2 లో..

● దశాబ్దాలుగా అడవిబిడ్డలు చదును చేసిన పోడు భూములను వారికే సాగు భూములుగా అందిస్తున్నాం

● తెలంగాణ ప్రభుత్వాన్ని మళ్లీ ఆశీర్వదించండి.. ప్రభుత్వ విప్, చెన్నూర్ శాసనసభ్యులు బాల్కసుమన్



*ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త*

దశాబ్దాలుగా గిరిజనులు చదును చేసిన పోడు భూములను సాగు భూములుగా మార్చి యాజమాన్యం హక్కు కల్పిస్తూ వారికే అందిస్తున్నామని ప్రభుత్వ విప్, చెన్నూర్ శాసనసభ్యులు బాల్కసుమన్ అన్నారు. సోమవారం జిల్లాలోని చెన్నూర్ పట్టణంలోని సంతోషిమాత ఫంక్షన్‌హాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అర్హులైన గిరిజన లబ్దిదారులకు పోడు భూములకు పట్టాలు అందజేశారు. అనంతరం ప్రభుత్వ విప్, చెన్నూర్ శాసనసభ్యులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి 9 సంవత్సరాల పాలనలో ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేసిందని, గిరిజనులకు ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ పోడు భూములను సాగు చేసుకున్న అర్హులైన గిరిజనులకు పట్టాలు అందించడం జరుగుతుందని తెలిపారు.

# కస్తూర్భాగాంధీ పాఠశాలల్లో అసలు ఏం జరుగుతుంది

▶▶ మెనూ ప్రకారం భోజనం అందించడం లేదంటూ ఫిర్యాదులు అందినా స్పందించని జిల్లా యంత్రాంగం

▶▶ మీడియా ప్రతినిధులను లోనికి అనుమతించకపోవడంపై వ్యక్తమవుతున్న పలు అనుమానాలు

▶▶ వార్తా కథనాలపై ఆందోళన చెందుతున్న విద్యార్థులు, వారి తల్లితండ్రులు



2లో...

*కుభీర్, ప్రభాతవార్త :*

మండల కేంద్రంలో ఉన్న కస్తూర్భా గాంధీ బాలికల పాఠశాలలో అసలు ఏం జరుగుతోంది..? విద్యా ర్థులకు మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నా లేదా దానిపై విద్యార్థుల తల్లితండ్రులలో ఆందోళన వ్యక్తమవుతోంది.

2 లో..




# ధరణిలో వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

## రియల్ ఎస్టేట్ వ్యాపారిపై

# పీడీ యాక్ట్ అమలు

-క్రూరమైన హత్య నేర పూరిత మైన బెదిరింపులకు పాల్పడ్డాడు

-సామాన్య ప్రజలను తీవ్ర భయ భ్రాంతులకు గురి చేసాడు



2 లో..

*ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త*

మంచిర్యాల జిల్లా రామకృష్ణా పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో హత్య చేసి, బెదిరింపులకు పాల్పడిన మామిడి శ్రీనివాస్ తండ్రి సమ్మయ్య, సీసీసీ నస్పూర్ అను "గుండా"పై రామగుండం పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరి పీడీయాక్ట్ ఉత్తర్వులు జారీచేసారు.

# కస్తూర్బాగాంధీ పాఠశాలల్లో అసలు ఏం జరుగుతోంది..?

<u>కుభీర్, ప్రభాతవార్త :</u>

**మొదటి పేజి తరువాయి :** మండల కేంద్రంలో ఉన్న కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో అసలు ఏం జరుగుతోంది..? విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నా లేదా దానిపై విద్యార్థుల తల్లితండ్రులలో ఆందోళన వ్యక్తమవుతోంది. మెనూ ప్రకారం భోజనం అందించడం లేదంటూ ఇటీవల జిల్లా సంబంధిత అధికారులకు ఫిర్యాదుచేసినా జిల్లా అధికారులు మాత్రం పట్టించు కోకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తమ వుతున్నాయి. దీనికి తోడు మీడియా ప్రతి నిధులను సైతం లోనికి రావద్దంటూ నిబంధనలు పెట్టడంతో కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో అసలు ఏం జరుగుతోందోనని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. విద్యార్థులకు సైతం మెనూ



ప్రకారం భోజనం అందించడం లేదంటూ విద్యార్థులు పాఠశాలకు వచ్చిన తల్లితండ్రులకు గోడు వినిపిస్తున్నారు. గత ఆదివారం మెనూ ప్రకారం 12.30 గంటలకు భోజనం అందించాలి కానీ సిబ్బంది 1.30 గంటలకు భోజనం పెట్టారు. అప్పటికే చాలా మంది విద్యార్థులు ఆకలితో కడుపు మాడ్చుకున్నారు. ఈ విషయం కూడా ఒక ప్రధాన పేపర్‌లో రాయడంతో విషయం బయట పడింది. అయినా జిల్లా యంత్రాంగం మాత్రం కుభీర్ కస్తూర్బాగాంధీ పాఠశాల వైపు కన్నెత్తి చూడడం లేదు. స్థానికంగా ఉన్న విద్యాధికారి సైతం కన్నెత్తి చూడకపోవడంపై పలు విమర్శలకు తావిస్తోంది. ఇప్పటికైనా జిల్లా అధి కారులు, మండల స్థాయి అధికారులు ఎంపిపి, జడ్పిటిసి, స్థానిక సర్పంచ్ ప్రతీ ఒక్కరూ స్పందించి కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను సందర్శించి విద్యార్థుల సమస్యలను తెలుసుకుని సమస్య పరిష్కారానికి కృషి చేయాలని స్థానికులు కోరుతున్నారు. పిల్లలను భయపెట్టి ఏ సమస్య కూడా బయటకు రాకుండా చేస్తున్న ప్రిన్సిపాల్‌పై కూడా చర్యలు తీసుకునేలా విద్యార్థుల తల్లితండ్రులు కోరుతున్నారు.

# డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్లను ప్రారంభించిన మంత్రి అల్లోల

<u>నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :</u>

**మొదటి పేజి తరువాయి :** తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వం ఏర్పడిన తర్వాతనే జిల్లా వ్యాప్తంగా అభివృద్ధి వేగంగా జరుగు తుందని, అందులో భాగంగానే పాక్‌పట్ల గ్రామంలో సబ్‌స్టేషన్ ఏర్పాటు చేసుకు న్నామని, రెండేళ్లలో కోటిన్నర నిధులతో సీసీ రోడ్లు వేయించామని అన్నారు. తొందరలోనే పాక్‌పట్ల గ్రామంలో ఆయిల్‌ఫాం ఫ్యాక్టరీ నిర్మాణం కాబోతుందని, దానికి సంబంధించిన భూమిపూజ కూడా పూర్తయిందని, ఇండస్ట్రియల్ మినిస్టర్ కేటీఆర్ చేతుల మీదుగా పనులు ప్రారంభమవుతాయని, సంవత్సరంన్నర లోగా పనులు పూర్తి అవుతాయని, దీనివల్ల గ్రామ ప్రజలకు ఉపాధి దొరుకుతుందని అన్నారు. వంట నూనె కావాలంటే ఎక్కడో దూరంగా వెళ్లి రావడం కన్నా ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ నిర్మాణం అయితే తక్కువ ధరలోనే ఇక్కడే వంట నూనె లభిస్తుందని అన్నారు. జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి మాట్లాడుతూ పాక్‌పట్ల గ్రామంలోని లబ్ధిదారులకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను పంపిణీ చేయడం వల్ల నిరుపేదలకు లబ్ధి చేకూ రుతు ందని, వారి సొంతింటి కళ నెరవేరిందని అన్నారు.



అదనంగా డ్రైనేజీ, తాగునీరు, మిషన్ భగీరథ ట్యాంక్ తదితర వివిధ రకాల సదుపాయాల కొరకు 30 లక్షలతో సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని అన్నారు. ముందు ముందు ఈ గ్రామం ప్రసిద్ధ గ్రామంగా రూపుదిద్దుకోనుందని, మన ఉమ్మడి జిల్లాతోపాటు వివిధ జిల్లాలకు ఉపయోగకరంగా ఉంటుందని, ఆయిల్‌పాం ఫ్యాక్టరీ ద్వారా ఎంతో లాభం చేకూరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ జీవన్‌రెడ్డి, సర్పంచ్ గంగారెడ్డి, జడ్పిటిసి జీవన్‌రెడ్డి, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# పోడు భూములకు పట్టాలు అందించిన ప్రభుత్వ విప్

<u>ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త</u>

**మొదటి పేజి తరువాయి** రాష్ట్ర వ్యాప్తంగా 1లక్షా 51వేల 146 మంది పోడు రైతులకు పట్టాలు అందించడం జరుగుతుందని, జిల్లాలోని చెన్నూర్ నియోజకవర్గంలో 666 మంది గిరిజనులకు 1వేయి 190 ఎకరాల పోడు భూములకు సంబంధించి పట్టాలు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. 2006 అటవీ హక్కుల చట్టం ప్రకారం 2005 డిసెంబర్ 13కు ముందు ఇవరకు సాగు చేస్తున్న వారిని అర్హులుగా గుర్తిస్తూ పోడు పట్టాలను అందించడంతో పాటు



పట్టాలు అందుకున్న వారందరికి ఈ వానాకాలం నుండే రైతు బంధును అందించడం జరుగుతుందని తెలిపారు. గిరిజనుల అస్తిత్వాన్ని గుర్తించి, వారి అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథాకలు అమలు చేయడం జరుగుతుందని, గత సంవత్సరం సెప్టెంబర్ 17న ముఖ్యమంత్రి ఇచ్చిన మాట ప్రకారం గిరిజన రిజర్వేషన్ పెంచినందువల్ల గిరిజన విద్యార్థులకు ఇంజనీరింగ్, మెడికల్ సీట్లు, అన్ని అవకాశాలు మెరుగుపడ్డాయని, టి.ఎస్.పిఎస్.సి ద్వారా గిరిజనులకు సుమారు 908 పోస్టులు అదనంగా వస్తున్నాయని తెలిపారు. అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్‌షిప్ పేరిట విదేశాలలో ఉన్నత విద్యను అభ్యసించే పేద గిరిజన విద్యార్థులకు ప్రభుత్వం 20 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తుందని, 500 జనాభా దాటిన 2వేల 471 గిరిజన తండాలను, ఆదివాసీ గూడాలను గ్రామ పంచాయతీలుగా మార్చడం జరిగిందని, దీనితో రాష్ట్రంలో 3వేల 146 గిరిజన గ్రామ పంచాయతీలు ఏర్పడ్డాయని తెలిపారు. రాష్ట్రంలో బంజారాల, ఆదివాసుల ఆత్మగౌరవాన్ని సమున్నతంగా చాటే విధంగా రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో అత్యంత ఖరీదైన స్థలాన్ని కేటాయించి 50 కోట్ల రూపాయలతో సంతన సేవాలాల్ బంజారా భవన్, కుమ్రంభీం ఆదివాసీ భవన్లను నిర్మించడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత గిరిజన సంక్షేమం కోసం ఇప్పటి వరకు 50వేల కోట్ల రూపాయాలు ఖర్చు చేయడం జరిగిందని, గిరిజన గ్రామాల్లో గ్రామపంచాయతీ భవనాలు, 1వేయి 275 కోట్ల రూపాయలతో 1వేయి 682 గిరిజన ఆవాసాలకు బి.టి రోడ్లు, 121 కోట్ల రూపాయలతో రాష్ట్ర వ్యాప్తంగా 58 గిరిజన భవనాల నిర్మాణంతో పాటు 8వేల 467 గిరిజన ప్రాంతాలకు 221 కోట్ల రూపాయల వ్యయంతో వ్యవసాయ విద్యుత్ సౌకర్యం కల్పించడం జరిగిందని, జనాభా దామాషా ప్రకారం ఎస్.టి రిజర్వేషన్లు 10శాతం పెంచడం ద్వారా విద్య, ఉపాధి అవకాశాలు మెరుగయ్యాయని, కళ్యాణలక్ష్మీ ద్వారా ఇప్పటి వరకు 1.55 లక్షల మందికి 1వేయి 906 కోట్ల రూపాయల ఆర్థిక సహాయం అందిందని, 8.2లక్షల మంది గిరిజన రైతులకు రైతుబంధు ద్వారా 8వేల 305 కోట్ల రూపాయలు అందించడం జరిగిందని తెలిపారు. గిరిజనుల పండు గలను అత్యంత ఘనంగా నిర్వహిస్తు న్నామని, 350 కోట్ల రూపాయలను ఖర్చు చేసి మేడారంలో మౌళిక సదుపాయాలు కల్పించడం జరిగిందని తెలిపారు. అడవిబిడ్డల సంక్షేమం దిశగా తెలంగాణ ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యుడు బోర్లకుంట వెంకటేష్‌నేత, అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) బి.రాహుల్, ట్రైనీ కలెక్టర్ పి.గౌతమి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మీ, సంబంధిత శాఖల అధి కారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.



## కొమురం భీమ్ విగ్రహాన్ని
# ఆవిష్కరించిన మంత్రి

<u>నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :</u>



**మొదటి పేజి తరువాయి :** తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత హైద రాబాద్ ట్యాంక్ బండ్‌పై కొమురం భీమ్ విగ్రహాన్ని ఏర్పాటు చేశా మన్నారు. ఆసిఫాబాద్ జిల్లాకు సీఎం కేసీఆర్ కొమురం భీమ్ పేరు పెట్టారని అన్నారు. జోడేఘాట్ వద్ద 25 కోట్లతో కొమురంభీమ్ మ్యూజియం ఏర్పాటుచేసినట్లు తెలిపారు. నిర్మల్ నియోజకవర్గంలో 800 లకు పైగా దేవాలయాలను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు.

## రియల్ ఎస్టేట్ వ్యాపారి పై
# పీడీ యాక్ట్ అమలు

<u>ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త</u>

**మొదటి పేజి తరువాయి :** ఈ ఉత్తర్వులను మందమర్రి సర్కిల్ ఇన్స్‌పెక్టర్ మహేందరం రెడ్డి, ఎస్.ఐ అశోక్‌లు పీడీ యాక్ట్ నిర్బంధ ఉత్తర్వులను అందజేసి నిందితున్ని చర్లపల్లి కేంద్ర కారాగానికి తరలించారు.

**-నిందితుని నేర నేపథ్యం....**

నిందితుడు మామిడి శ్రీనివాస్ పలు ప్రాంతాల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ ఇదే వ్యాపారంలో ఉన్న నడిపెల్లి లక్ష్మీకాంతారావును క్రూరమైన హత్య చేసాడు, నేరపూరిత బెదిరింపులు వంటి నేరాలకు పాల్ప డడం, చట్టానికి వ్యతిరేకంగా నడుచుకుంటూ, శాంతి భద్రతలకు విఘాతం కలిగించాడు. ఇతని చర్యలు చట్టానికి విరుద్ధంగా ఉండడం వల్ల, రామ గుండం కమిషనరేట్ పరిధిలో సామాన్య ప్రజలపై, శాంతి సామరస్యాలపై ప్రతికూల ప్రభావం కలిగిస్తున్నాయి. కాఇవున నిందితునిపై రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధలో మూడు కేసులు నమోదు చేయడం జరిగింది. నేరస్తుని పై పీడి యాక్ట్ అమలు చేయుటకు కృషి చేసిన బెల్లంపల్లి ఏసీపీ సదయ్య, మందమర్రి సర్కిల్ ఇన్స్‌పెక్టర్ మహేందర్ రెడ్డి, రామకృష్ణాపూర్ ఎస్ఐ అశోక్‌లను సిపి అభినందించారు.

## ధరణిలో వచ్చిన దరఖాస్తులను
# త్వరితగతిన పరిష్కరించాలి

<u>ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ,ప్రభాతవార్త :</u>

**మొదటి పేజి తరువాయి :** ధరణి పోర్టల్‌లో వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిషర్కించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ రాజేశంతో కలిసి అధికారులతో ధరణి ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ధరణిలోని 33 మాడ్యూల్స్ ద్వారా అందిన దరఖాస్తులను క్షుణంగా పరిశీలించి రికార్డులను అనుసరించిన పూర్తిస్థాయి నివేదిక రూపొందించి అందించాలని తెలిపారు. ధరణిలో వచ్చిన దరఖాస్తులను త్వరతిగతిన పరిష్కరించి జిల్లాను ముందంజలో ఉంచేందుకు కృషిచేయాలని తెలిపారు. ధృవపత్రాల కొరకు వచ్చిన దరఖాస్తులను ప్రభుత్వం నిబంధనలను అనుసంరించి త్వరగా జారీ చేసేందుకు తహసీల్దార్లు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. పేరు, విస్తీర్ణం సవరణ కొరకు వచ్చిన దరఖాస్తులను రికార్డుల ప్రకారం పరిశీలించి పరిష్కరించాలని తెలిపారు. పెండింగ్లో ఉన్న వాటిపై పూర్తిస్థాయి నివేదిక రూపొందించి అందజేయాలని తహసీల్దార్లను ఆదేశించారు. జిల్లాలో ఫోటో డూప్లికేట్ ఓటర్లను తొలగించడానికి చర్యలు తీసుకోవాలని దీనికోసం ఓటర్ జాబితాను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసీలార్లు, డిప్యూటి తహసీల్దార్లు పాల్గొన్నారు.



# కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఆర్డినెన్స్‌ను వెంటనే రద్దుచేయాలి

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :**



కేంద్ర ప్రభుత్వం ఢిల్లీ ప్రభుత్వంపై వ్యతిరేక తీసుకువచ్చిన ఆర్డినెన్స్‌ను వెంటనే రద్దు చేయాలని నిర్మల్ జిల్లా ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ సయ్యద్ హైదర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ నాయకులతో కలిసి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిర్మల్ జిల్లా కేంద్రంలో నిరసనలు చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నరేంద్రమోడీ పాలనలో కార్మిక విధానాలను అవలంభిస్తోందని మండిపడ్డారు. కార్మికుల పొట్టకొట్టే అనేక చట్టాలను తీసుకువచ్చి వారిని అబాసు పాలుచేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆమ్ ఆద్మీ పార్టీ నిర్మల్ టౌన్ కో ఆర్డినేటర్ ద్యావరిశెట్టి రవీంధర్, మహిళా నాయకురాలు షబానా బేగం, నిర్మల్ టౌన్ మైనార్టీ జనరల్ సెక్రటరీ సోఫీ ఇమ్రాన్, నిర్మల్ టౌన్ యూత్ వింగ్ కో ఆర్డినేటర్ మహమ్మద్ అఖిఫ్, మహమ్మద్ ముసేబ్, నిర్మల్ జిల్లా సోషల్ మీడియా ఇంచార్జి నాయకులు పాల్గొన్నారు.

# కళాశాల అధ్యాపకుడికి ఘన సన్మానం

**లోకేశ్వరం, ప్రభాతవార్త :**

లోకేశ్వరం మండలంలోని ధర్మోరా గ్రామానికి చెందిన మంద చిన్నయ్య లోకేశ్వరం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గత 14 సంవత్సరాలుగా భౌతికశాస్త్రం ఒప్పంద అధ్యాపకుడిగా విధులు నిర్వహిస్తున్నారు. ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఒప్పంద అధ్యాపకులను పర్మినెంట్ చేస్తూ ఉత్తర్వులు జారీచేసింది. ఈ సందర్భంగా ధర్మోరా గ్రామ అభివృద్ధి కమిటి, మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో చిన్నయ్యను శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ తమ గ్రామానికి చెందిన చిన్నయ్య కళాశాలలో అధ్యాపకుడిగా ఎంతో మంది విద్యార్థులను విద్యావంతులుగా తీర్చిదిద్దడం మా గ్రామానికి ఎంతో గర్వకారణమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి మామిడి నారాయణరెడ్డి, సర్పంచ్ శారద భాస్కర్, మాజీ సర్పంచ్ నర్సయ్య,



శ్రీనివాస్‌రెడ్డి, భూమేష్, ఆజోబా పటేల్, సాయన్న, గ్రామస్థులు పాల్గొన్నారు.

# మంత్రిని, కలెక్టర్‌ను కలిసిన గెస్ట్ లెక్చరర్‌లు

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :**

నిర్మల్, భైంసా డిగ్రీ కళాశాలలకు చెందిన గెస్ట్ లెక్చరర్లు సోమవారం రోజు రాష్ట్ర మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డిలను వారు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గెస్ట్ లెక్చరర్లు మంత్రికి ఆటో రెన్యువల్, కన్సలిడేటెడ్ పే ఇవ్వాలని వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గెస్ట్ లెర్చరర్ల వినతిపత్రంలోని అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని కలెక్టర్



వరుణ్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో డా.ఎల్మల రంజిత్ కుమార్, ఎ.తిరుపతిరెడ్డి, డా.రామ్ మోహన్, టి.సురేంధర్, ఎ.నరేంధర్, రవీంధర్, కె.మురళీధర్, ఎం.రాజు, మజ్హర్, వాసె, అబ్దుల్లా, సాజిద్, ఆర్ దిలీప్ కుమార్



తదితరులు పాల్గొన్నారు.

## ఐఎంఎ నిర్మల్ శాఖ అధ్యక్షులు డా.రామకృష్ణకు ఘన సన్మానం

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :**




జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి హైదరాబాద్‌లోని క్షత్రియ హోటల్‌లో ఉత్తమ వైద్యులుగా, నిర్మల్ ఐఎంఎ అధ్యక్షులు డాక్టర్ రామకృష్ణకు శాలువతో ఘనంగా సన్మానించారు. నిర్విరామంగా వైద్య సేవలు అందిస్తున్న ప్రభుత్వ, ప్రైవేటు వైద్యులను ఈ సందర్భంగా మంత్రి హరీష్‌రావు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తీన్నరు హరీష్‌రావు, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, డాక్టర్ బీఆర్ రావు, ఐఎంఎ రాష్ట్ర నాయకులు డాక్టర్ సంపత్, డాక్టర్ కాళీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై అధికారులు వెంటనే స్పందించాలి

**- జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి**

**నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :**



ప్రజా సమస్యలపై అధికారులు వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి సూచించారు. సోమవారం రోజు నూతన కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి అదనపు కలెక్టర్ రాంబాబుతో కలిసి ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రజలు తమ సమస్యలను అర్జీల రూపంలో అందజేస్తారని, వీటిపై సంబంధిత శాఖ అధికారులు పరిశీలించి వెంటనే తగు చర్యలు తీసుకుని పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఇందులో గెస్ట్ లెక్చరర్‌లు తమ సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రం అందజేయడం జరిగింది. అలాగే పోడు భూముల పట్టాలు పంపిణీ చేయాలని పలువురు వినతిపత్రం అందజేయడం జరిగింది. ఇందులో మొత్తం వివిధ రకాల సమస్యలతో కూడిన వినతిపత్రాలు 45 వచ్చాయని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయాశాఖల అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# నిర్మల్ వార్త

## గురుపూర్ణిమ మహోత్సవంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామారావు పాటిల్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :**





గురుపూర్ణిమ మహోత్సవాన్ని పురస్కరించుకుని లోకేశ్వరం మండలంలోని బ్రహ్మేశ్వర్ ఆశ్రమంలో గల పురాతన శివాలయంలో ముధోల్ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పవార్ రామారావు పాటిల్ సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీశ్రీశ్రీ సత్యానంద స్వామీజి సమాధిని సందర్శించి స్మరించుకుని గురువు ఆశీస్సులు తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా రామారావు పాటిల్ మాట్లాడుతూ సమాజంలో తల్లి, తండ్రి తర్వాత స్థానం గురువుదే అని, మన లోని జ్ఞాన జ్యోతిని వెలిగించి అజ్ఞానపు చీకట్లను ప్రారదోలే దైవ స్వరూపం గురుదేవుడని తెలియజేశారు. అంతేకాకుండా స్వామి భౌతికంగా మన మధ్య లేకపోయినప్పటికీ వారి ఆశీస్సులు ఎల్లవేళలా మనపై ఉంటాయని, వారు చూపించిన సత్య, ధర్మ, సన్మార్గ మార్గంలో ప్రజలందరూ ప్రయాణించాలని తెలియజేయడం జరిగిందన్నారు. అనంతరం ఆలయ కమిటి వారు ఆయనను శాలువతో ఘనంగా సత్కరించారు. కమిటీ వారు నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఆయన వెంట మాజీ మున్సిపల్ చైర్మెన్ గంగాధర్, వడ్తాల్ సర్పంచ్ విఠల్‌రెడ్డి, తూమొల్ల దత్తు, లింగారెడ్డి, మాజీ సర్పంచ్, భారతీయ జనతాపార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బాలాజీ పటేల్, భూమారెడ్డి, శ్రీనివాస్‌రావు, రమణరెడ్డి, దేవేంధర్‌రెడ్డి, భరత్, రమేష్‌రెడ్డి, చిన్నారెడ్డి, భోజారెడ్డి, రమేష్‌రెడ్డి, హన్మగౌడ్, శివయ్య, మధు, సుదర్శన్, రఘుపటేల్ తదితరులు ఉన్నారు.

## బాధితునికి మంత్రి పరామర్శ

**నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :**



నిర్మల్ పట్టణంలోని గాజుల్‌పేట్‌కి చెందిన సల్లా ఉద్దీన్ ప్రమాదవశాత్తు ఆదివారం రాత్రి ద్విచక్ర వాహనంపై నుంచి పడి గాయాలు కాగా విషయం తెలుసుకున్న రాష్ట్ర మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ గంధ్రత్ ఈశ్వర్‌లు సోమవారం రోజు ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని మంత్రి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని సూచించారు. త్వరగా కోలుకోవాలని మంత్రి ఆకాంక్షించారు. మంత్రి వెంట ఆరిఫ్, సలీమ్ తదితరులు ఉన్నారు.

# బెల్లంపల్లి గడపగడపకు బిజేపి నరేంద్ర మోడి సంక్షేమ పథకాలు

బెల్లంపల్లి, ప్రభాతవార్త



బెల్లంపల్లి పట్టణంలోకి 5,16,28,29 వార్డుల బూతులలో నరేంద్ర మోడీ ప్రధానమంత్రి ఈ తొమ్మిది సంవత్సరాల పరిపాలనలో దేశం ప్రజల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల వివరాలు కరపత్ర రూపాలలో ప్రతి గడపకు అందజేయం జరిగింది. బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులు కోడి రమేష్ మాట్లాడుతూ నరేంద్ర మోడి ప్రభుత్వం దేశ ప్రజల కోసం చిట్టచివరి వ్యక్తి వరకు సంక్షేమ పథకాలు చేరాలని పరిపాలిస్తుంటే ఈ బిఆర్ఎస్ ప్రభుత్వం అబద్దపు మాటలతోటి అసత్యపు ప్రచారాలతోటి మొన్నటివరకు పోడు భూములు దున్నుకున్న వారిని గిరిజనలను పోలీసు లాఠీలు విరిగేలాగా కొట్టి జేళ్లలో పెట్టి అక్రమ కేసులు బనాయించి ఎలక్షన్ల రాగనే తూతూ మంత్రంగా కొంతమందికి పోడు భూముల పట్టాలిచ్చి గిరి పుత్రులను నమ్మిస్తారా ఇంతవరకు రైతులకు రుణమాఫీ చేయకుండా గిట్టుబాటు ధర కావాలని ఖమ్మం జిల్లాలో కలెక్టర్ కార్యాలయం ముందు గిట్టుబాటు ధర కోసం నిరసన తెలిపిన రైతులను ఒక తీవ్రవాదులను కొట్టినట్టు కొట్టి మహిరంగా రైతన్న చేతులకు సంకుళ్ల వేసి జైల్లో పెట్టిన ఈ బిఆర్ఎస్ ప్రభుత్వం నియంత పాలనకు నిదర్శం కాదా ప్రజలు అన్ని గమనిస్తున్నారు. మీ మాయల మరాఠీ మాటలు నమ్మే పరిస్థితిలో తెలంగాణ ప్రజలు లేరు ఖచ్చితంగా ఈసారి మీకు బుద్ధి చెప్తారు. డబుల్ ఇంజన్ సర్కార్ బిజేపి తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రావడం తథ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లి కన్వీనర్ రాచర్ల సంతోష్, అ్పకాలిక విస్తారక్ మయహేశ్వర్ సుమన్, శక్తి కేంద్ర ఆంచార్జి బాసమోయిన యుగంధర్, సీనియర్ నాయకులు రేవెల్లి రాజలింగు, జిల్లా కార్యవర్గ సభ్యులు సబ్బని రాజనర్సు, ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ఎరుకల శ్రీనివాస్, బెల్లంపల్లి నియోజకవర్గ ఐటీ సెల్ కన్వీనర్ అరవింద్, మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు గోమాస కమల, పట్టణ ఉపాధ్యక్షులు మేకల రాజశేఖర్, పట్టణ ప్రధాన కార్యదర్శి కనకం విజయ్, బీసీ మోర్చా ఉపాధ్యక్షులు జీదుల రాములు, బండారి అశోక్, కార్యదర్శి జిమ్మిడి వెంకటేష్, గాండ్ల మహేష్, బూత్ అధ్యక్షులు రాజమల్లు. రజినీకాంత్, జీవన్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చెన్నూర్ నియోజకవర్గంలో బిఆర్ఎస్‌కి ఓటమి తప్పదు

మందమర్రి, ప్రభాతవార్త



మందమర్రి పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన పార్లమెంటన స్థాయి, మండల స్థాయి ముఖ్య నాయకులు, నియోజకవర్గాల ఇంచార్జిలా ప్రమాణ స్వీకారం సమావేశములో తెలుగుదేశం పార్టీ చెన్నూరన నియోజకవర్గం ఇంచార్జి సంజయ్ కుమార్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు కుటుంబ పరిపాలనకు తెలుగుదేశం పార్టీ మాత్రమే ప్రజల పక్షాన నిలబడి నాలుగు కోట్ల ప్రజలకి అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గుల్లపల్లి ఆనంద్ మాట్లాడుతూ ఎవరెన్ని కుతంత్రాలు చేసినా బాల్క సుమన్ నీ ఒడగొట్టే సత్తా కార్మిక బిడ్డ సంజయ్ కుమార్‌కి మాత్రమే ఉన్నదని దళిత బంధు టిఆర్ఎస్ బంద్‌గా మారిందని బీసీ బంధు టిఆర్ఎస్ కార్యకర్తలకు మాత్రమే అని సింగరేణి మొత్తం దోచుకుని కేసిఆర్ కుటుంబం విదాపేశాలలో పెటుట్బడి పెడుతున్నారని కావున తెలుగుదేశం పార్టీ పేద, బడుగు ప్రజల కోసం పుట్టిన పార్టీ అని రానున్న రోజుల్లో 119 నియోజకర్గాల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించి తెలంగాణ ప్రజల రుణం తీర్చుకుంటామని కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి ఎండి షరీఫ్, రామగుండం ఇంచార్జి పెద్దపల్లి సత్యనారాయణ, పట్టణ అధ్యక్షులు జక్కుల సమ్మయ్య, టిఎన్జిసి ప్రధాన కార్యదర్శి మణిరాంసింగ్, రాష్ట్ర నాయకులు వాసాల సంపత్, భాస్కర చారి, పట్టణ ఇంచార్జి ముల్కల లక్ష్మీరాజం, ప్రధాన కార్యదర్శి కారం రాజుగోలేటి సురేందర్, అనంతలక్ష్మీ, ఆర్.జయ తదితరులు పాల్గొన్నారు

# దళిత బంధు పథకంలో రాజకీయ జోక్యం లేకుండా చూడాలి

## -దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి దేవి పోచన్న

నస్పూర్, ప్రభాతవార్త

దళిత బంధు పథకంలో రాజకీయ జోక్యం లేకుండా చూడాలని దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి దేవి పోచన్న తెలిపారు. సోమవారం నస్పూర్ తాహసిల్దార్‌కు వినతి పత్రం ఇచ్చి మాట్లాడుతూ, 2018 శాసనసభ ఎన్నికల సందర్భంగా బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దాఆనలను అమలు చేయడంలో జాప్యం చేస్తుందని, దళిత హక్కుల పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర కౌన్సిలన పిలుపులో భాగంగా వినతి పత్రం ఇచ్చామని తెలిపారు. దళిత బంధు పథకాన్ని సమగ్రంగా అమలు చేయాలని, దళిత బంధు పథకంలో రాజకీయ జోక్యం లేకుండా లబ్దిదారులను ఎంపిక చేయాలని, జీవో నెం:25ను సవరించి, గృహలక్ష్మీ పథకాన్ని ప్రతి నియోజకవర్గంలో ప్రతి దళిత కుటుంబానికి వర్తింపచేసి, ఇల్లు నిర్మాణానికి 10లక్షల రూపాలయలు ఇవ్వా లని, ప్రభుత్వ భూముల్లో నివాసం ఉంటున్న వారికి జీవో నెంబర్ 58,59 ప్రకారం పట్టాలు ఇవ్వాలని. పేదల ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వ భూమి లేకపోతే ప్రైవైటు భభూమిని ప్రభుత్వమే కొనుగోలు చేసి వారికి ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో కాశి పాక లింగయ్య, కౌటం శ్రీనివాస్, గోడిసెల రాజు, లక్ష్మణ్, రవికుమార్, కొమురయ్య, ఇగురపు రవి తదితరులు పాల్గొన్నారు.



# అట్టహాసంగ ముగిసిన యువ ఉత్సవ్

మంచిర్యాల, ప్రభాతవార్త

స్థానిక ఎఫ్‌సిఏ ఫంక్షన్‌హాల్‌లో నెహ్రూ యువ కేంద్ర ఆధ్వ ర్యంలో నిర్వహించిన యువ ఉత్సవ్‌కి ముఖ్యఅతిథిగా మంచి ర్యాల శాసనసభ్యులు దివాకర్ రావు, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ గాజుల ముఖేష్ గౌడ: హాజరై విద్యార్థులు కళాత్మక రంగంలో జాతీయ స్థాయిలో రాణించాలన్నారు. అనంతరం విద్యార్థులకు ప్రథమ, ద్వితీ య, తృతీయ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్రం అధికారి సుశీల్ బాడ్, జిల్లా జాతీయ సేవా పథకం అధికారి చంద్రమోహన్ గౌడ్, 200 మంది విద్యా ర్థులు పా ల్గొన్నారు.





# మంచిర్యాల వార్త

# వర్కింగ్ జర్నలిస్ట్‌ల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో పూర్తి రాయితీ ఇవ్వాలి

## -టీ.డబ్లు.జే.ఏఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తోట్ల మల్లేష్, గోపతి సత్తయ్య

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త

ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న జర్నలిస్ట్‌ల పిల్లలకు పూర్తి రాయితీ ఇవ్వాలని టీ.డబ్లు.జే.ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తోట్ల మల్లేష్ యాదవ్, గోపతి సత్తయ్యలు కోరారు. ఫీజు రాయితీ విషయమై సోమవారం డిఈఓ కార్యాలయం సూపరిండెంట్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్ట్ వృత్తిని నమ్ముకుని నిత్యం ప్రజలకు, ప్రభుతానికి మధ్య వారధిగా ఉంటున్న, ప్రజా సమస్యలపై వార్తలు అందిస్తున్న జర్నలిస్ట్‌లు చాలీచాలని వేతనాలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రతి ఏడాది మాదిరిగా 50 శాతం రాయితీ కాకుండా పూర్తి రాయితీ అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కమిటీ సభ్యులు చింతకింది మధుసూదన్, జిల్లా ఉపాధ్యక్షుడు అత్తె సాగర్‌లు పాల్గొన్నారు.

# ఏబీవీపీ మంచిర్యాల జిల్లా నూతన కన్వీనర్‌గా మారం సందీప్

బెల్లంపల్లి, ప్రభాతవార్త



అఖిల భారతీయ విద్యార్థి పరిషతన తెలంగాణ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన జూన్ 28,29,30 తేదీలలో ప్రాంతీయ అభ్యాస వర్గ పాలమూరు నిర్వహించడం జరిగింది. అనంతరం రాష్ట్ర అధ్యక్షుడు జనారెడ్డి వివిధ జిల్లా కన్వీనర్లు బాధ్యతలు ప్రకటించడం జరిగింది. అందులో భాగంగా మంచిర్యాల మంల దొరగారిప్లి గ్రామానికి చెందిన మారం సందీప్‌ను మంచిర్యాల జిల్లా కన్వీనర్‌గా ప్రకటించడం జరిగింది. సందాప్ గతంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా పెద్దపల్లి నగర్ కార్యదర్శి, పెద్దపల్లి నగర ఉపాధ్యక్షుడు కళాశాల అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించాడు. ఈ సందర్భంగా మారం సందీప్ మాట్లాడుతూ నా పై నమ్మకం ఉంచి ఈ బాధ్యత అప్పగించిన రాష్ట్ర శాఖకి, పెద్దలకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు. అలాగే విద్యారంగ సమస్యలపై అనునిత్యం పోరాటం చేస్తానని తెలియజేశారు.

# బెల్లంపల్లి నియోజకవర్గం బిఎస్పి అధ్యక్షుడిగా దాసారపు రాజు నియామకం

బెల్లంపల్లి, ప్రభాతవార్త



డా.ఆర్.ఎస్ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గం బిస్పీ పార్టీ అధ్యక్షుడిగా కాసిపేట మండలానికి చెందిన న్యాయవాది దాసారపు రాజును నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు ఎం.వి.గుణ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా దాసారపు రాజు మాట్లాడుతూ తెలంగాణలో బహుజనుల బతుకులు మార్చడానికి డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్‌తో కలిసి బహుజనులను ఐక్యం చేసి బహుజన రాజ్యాది. కారం కోసం, బెల్లంపల్లి నియోజకవర్గంలో అధికార పార్టీ అవలంభిసు

# ధరణిలో వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

## -జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ,ప్రభాతవార్త :**
ధరణి పోర్టల్‌లో వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ రాజేశంతో కలిసి అధికారులతో ధరణి ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ధరణిలోని 33 మాడ్యూల్స్ ద్వారా అందిన దరఖాస్తులను క్షుణంగా పరిశీలించి రికార్డులను అనుసరించిన పూర్తిస్థాయి నివేదిక రూపొందించి అందించాలని తెలిపారు. ధరణిలో వచ్చిన దరఖాస్తులను త్వరతిగతిన పరిష్కరించి జిల్లాను ముందంజలో ఉంచేందుకు కృషిచేయాలని తెలిపారు. దృవపత్రాల కొరకు వచ్చిన దరఖాస్తులను ప్రభుత్వం నిబంధనలను అనుసంరించి త్వరగా జారీ చేసేందుకు తహసీల్దార్లు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. పేరు, విస్తీర్ణం సవరణ కొరకు వచ్చిన దరఖాస్తులను రికార్డుల ప్రకారం పరిశీలించి పరిష్కరించాలని తెలిపారు. పెండింగ్లో ఉన్న వాటిపై పూర్తిస్థాయి నివేదిక రూపొందించి అందజేయాలని తహసీల్దార్లను ఆదేశించారు. జిల్లాలో ఫోటో డూప్లికేట్ ఓటర్లను తొలగించడానికి చర్యలు తీసుకోవాలని దీనికోసం ఓటర్ జాబితాను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసీలార్లు, డిప్యూటి తహసీల్దార్లు పాల్గొన్నారు.



# ఇండ్ల పట్టాలు ఇవ్వకుంటే ప్రభుత్వ భూములు కబ్జా చేస్తాం

**ఆసిఫాబాద్ రూరల్,ప్రభాతవార్త :**



పేదలకు డబుల్ బెడ్‌రూం ఇండ్లు, ఇండ్ల పట్టాలు ఇవ్వకుంటే జిల్లాలో ప్రభుత్వ భూములు పేదలతో కూడి కబ్జా చేసి ఇల్లు నిరినంచుకుంటామని ప్రజా సంఘాల నాయకులు హెచ్చరించారు. సోమవారం జిల్లాలోని పేదల డబుల్ బెడ్ రూం ఇండ్ల కోసం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లాలోఇన వివిధ ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున గృహలక్ష్మి లబ్దిదారులు తరలిరావడంతో మొదట లోపలికి అనుమతించలేదు. కలెక్టరేట్ ఎదుట గొడవ అయ్యే అవకాశం ఉండడంతో కలెక్టర్ వారిని లోనికి పిలిపించుకుని మాట్లాడారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ జిల్లాలో అనేక మంది పేదలు ఇండ్లు ఇండ్ల స్థలాలు లేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం గతంలో డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఇస్తామని హామీ ఇచ్చిందని నేటికి వాటికి నెరవేర్చలేదని ఆరోపించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇతర జిల్లాల్లో కొంత మేరకు డబుల్ బెడ్ రూం ఇండ్ల ప్రక్రియ పూర్తయినప్పటికి జిల్లాలో కనీసం ప్రారంభం కూడా కాలేదని తెలిపార.ఉ కలెక్టర్ స్పందించి సాద్యమైనంత త్వరలో పేదలను గుర్తించి వారికి ఇండ్లు ఇండ్ల పట్టాలు ఇవ్వాలని లేదంటే జిల్లాలో కబ్జాకు గురైన ప్రభుత్వ భూములను గుర్తించి పేదలతో ఇల్లు నిర్మించుకునేలా చేస్తామని అన్నారు. వచ్చిన వారు దరఖాస్తు ఇవ్వాలని వారి కోసం ప్రత్యేక ఏర్పాటు చేస్తామని ప్రభుత్వంతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో నాయకులు లబ్దిదారులు శాంతించారు. ఈ కార్యక్రమంలో సీఐటియూ జిల్లా అధ్యక్షుడు అల్లూరి లోకేష్, నాయకుడు ముంజం ఆనంద్, కేవిపీఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్, డీవైఎఫ్ఐ నాయకులు రాజ్‌కుమార్, వివిధ ప్రజా సంఘాల నాయకులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

# ఆన్‌లైన్ క్లాసులు కొనసాగించాలి

**ఆసిఫాబాద్ రూరల్,ప్రభాతవార్త :**



జిల్లా విద్యాశాఖ ఆద్వర్యంలో ఉపాధ్యాయుల సహకారంతో నిర్వహిస్తున్న ఆన్‌లైన్ క్లాసులను కొనసాగించాలని ఉపాధ్యాయ సంఘాల ఐక్య వేదిక నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని స్థానిక డీఈఓ కార్యాలయంలో డీఈఓ అశోక్‌కు ఆన్‌లైన్ క్లాసులు కొనసాగించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్బంగా నాయకులు మాట్లాడుతూ జిల్లా విద్యాశాఖ కుమ్రం భీం ఆసిఫాబాద్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల సహకారంతో నిర్వహించిన ఉచిత పాలిటెక్నిక్ కోచింగ్‌లో 108 మంది విద్యార్థులకు 98 మంది విద్యార్థులు అర్హత సాధించారన్నారు. ప్రతిష్టాత్మకమైన ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ప్రవేశం పొందనుండడం సంతోషకరమైన విషయమని, కుమ్రం భీం జిల్లా విద్యాపరంగా ఆర్థికంగాను వెనుకబడి జిల్లా అనేది వాస్తవమని పేర్కొన్నారు. అంబేద్కర్ జయంతి సందర్బంగా 14 ఏప్రిల్ 2023న జిఆల్ల విద్యార్థులకు ఇంజనీరింగ్ విద్యను అందించడానికి మొదటి మెట్టైనా ఉచిత పాలిసెట్ కోచింగ్‌ని ప్రారంభించడం అభినందనీయమని అన్నారు. ఈ కోచింగ్‌లో దాదాపు 70 నుండి 80 మంది విద్యార్థులు పాలిటెక్నిక్ కళాశాలలో చేరి ఇంజనీరింగ్ విద్యను పొందడానికి అవకాశం ఏర్పడిందని అన్నారు. విద్యార్థుల ప్రయోజనం కోసం ఆ ఆన్‌లైన్‌ల నిర్వహణను కొనసాగించాలని అన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక నాయకులు మేడి చరందాస్, వైద్య శాంతికుమారి, సోయం ఇందురావ్, కంపెల్లి ఉశన్న, హేమంత్ షిండే, లైసెట్టి ప్రితి, సంజయ్‌కుమార్, తలండి లక్ష్మణ్, జాదవ కిరణ్‌కుమార్, రమేష్, చరందాస్, శ్యాంసుందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**సిర్పూర్ (టి),ప్రభాతవార్త :**
సిర్పూర్ (టి) మండలంలోని భూపాలపట్నం గ్రామానికి చెందిన నిరుపేదర ఐతు టాక్రే బిక్కు వారం రోజుల క్రితం పిడుగు పాటుకు గురై మృతిచెందాడు. విషయం తెలుసుకున్న మాలీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రైతు హక్కుల సాధన సమితి సభ్యులు సోమవారం కుటుంబాన్ని పరామర్శించారు. అదే విధంవగా రైతుల హక్కుల సాదన సమితి ద్వారా దాత సహకారంతో 56,700 రూపాయలతో పాటు మాలీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రూ. 5 వేలు మొత్తం రూ. 61,700లు జమ చేసి బిక్కు కుటుంబానికి అందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగతి రవి, మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ఇందూరి తిరుపతి, సాధన సమితి సభ్యులు పాల్గొన్నారు.



## కుమురంభీం ఆసిఫాబాద్ వార్త



# ఎరువు దుకాణాలు, గోడౌన్‌లను తనిఖీ చేసిన వ్యవసాయధికారులు

**కాగజ్‌నగర్ రూరల్,ప్రభాతవార్త :**





కాగజ్‌నగర్ మండలంలోని పలు ఎరువుల దుకాణాలను, గోడౌన్‌లను సోమవారం వ్యవసాయాధికారులు తనిఖీ చేశారు. ఇందులో భాగంగా పలు డీలర్ల దుకాణాలలో ఉన్న ఎరువులకు స్టాప్‌సీల్ ఇవ్వడం జరిగిందని, డీలర్లు ఎరువులను పీఓఎస్ మిషన్ ద్వారా మాత్రమే రైతులకు అమ్మాలని హెచ్చరించారు. కొందరు డీలర్లు పీఓఎస్ మిషన్ ద్వారా అమ్మకుండా ఉన్నందుకు స్టాప్‌సీల్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఇప్పటికప్పుడు మిషన్‌లో ఉన్న స్టాక్ మరియు గోడౌన్‌లలో ఉన్న స్టాక్ సరిగ్గా ఉండాలని డీలర్లలను హెచ్చరించారు. మిషన్‌లో స్టాక్ ఎప్పటికప్పుడు రైతుల వేలి ముంద్ర తీసుకొని క్లీయర్ చేయాలని అన్నారు. ఎవరైనా అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలు త్పవని హెచ్చరించారు. మన సొసైటిలో 80 టూనర్స్‌ల ఎరువులు అందుబాటులో ఉన్నాయని అన్నారు. రైతులకు అనవసరమైన ఎరువులు, పురుగు మందులు అమ్మి వారికనిబ్బంది పెట్టకూడదని అన్నారు. స్టాక్ రిజిస్టర్, బిల్లు బుక్ ఎప్పటికపనఉపడు అప్‌డేట్ చేసుకోవాలని తెలిపారు. ఈ తనిఖీల్లో ఏడీఏ మనోహర్, మండల వ్యవసాయాధికారి రామకృష్ణ, ఏఈఓ శ్రీనివాస్, డీలర్లు, రైతులు పాల్గొన్నారు.

# పోడు భూముల పట్టాల పంపిణి కార్యక్రమం

**కెరమెరి,ప్రభాతవార్త :**



దేశంలో ఏ రాష్ట్రంలో ఈ స్థాయిలో ఒకేసారి ఇంత పెద్ద మొత్తంలో అటవీ భూమిపై హక్కులు అందించలేదని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, జడ్పి చైర్మన్ కోవలక్ష్మి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని స్టార్ ఫంక్షన్‌హాల్‌లో పోడు భూముల పట్టాలు జడ్పి చైర్మన్, ఎమ్మెల్యే పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పెందూర్ మోతిరాం, జడ్పిటిసి దుర్పతాబాయి,వైస్ ఎంపిపి అబ్దుల్ కలాం, మండల సర్పంచ్‌ల అధ్యక్షుడు కుమ్రం నాణేశ్వర్, స్థానిక సర్పంచ్ బైనబాయి, మండలంలోని సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, సంబంధిత ధికారులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఐటీడీఏ పీఓకు ఘన సన్మానం



**నేరడిగొండ, ప్రభాతవార్త:**
ఐటీడీఏ పీఓగా చాహత్ బాచ్ పయ్ ఆసిఫాబాద్ జిల్లా స్థానిక సంస్థలకు అదనపు కలెక్టర్ విధులు నిర్వహించారు. ఆదివారం ఐటీడీఏ పీఓగా బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈవిషయం తెలుసుకున్న గిరిజన లంబడీల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు మహేందర్ జాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు పోడు పట్టా భూములలో ఎలాంటి అక్రమాలు చేయకుండా గిరిజన ఆదివాసుల ఇంటింటికీ పట్టాలు చేరే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో ఆసిఫాబాద్ జిల్లా ఇన్‌చార్జి భానోత్ రవీందర్, ఆదిలాబాద్ లైవ్ జిల్లా నాయకులు అర్జున్, వసంత్, సేవాదాస్, ప్రశాంత్, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో పాఠశాలలో వైద్య శిబిరం

**ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:**



మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాలలో 150 మంది విద్యార్థులకు సికల్ సెల్ అనిమియా వైద్య పరీక్షలు నిర్వహించగా, అందరికీ సాధారణ ఫలితం వచ్చిందని డాక్టర్ నిర్ధారించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోపాల్‌సింగ్, వైద్యాధికారి డాక్టర్ శ్రీకాంత్, సూపర్‌వైజర్ శ్రీనివాస్, హెల్త్ అసిస్టెంట్ బలరాం, ఏజాజ్, రమేశ్; ఏఎన్ఎం సుగుణ పాల్గొన్నారు.

## విద్యార్థి దశ నుంచే పోటీతత్వం ఉండాలి

### -శ్రీరాంపూర్ జీయం సంజీవ రెడ్డి

**నస్పూర్, ప్రభాతవార్త**



విద్యార్థి దశ నుంచే పోటీతత్వం ఉండాలని శ్రీరాంపూర్ జీయం సంజీవ రెడ్డి తెలిపారు. సోమవారం సీసీసీ సంగరేణి స్కూల్‌లో విద్యార్థులకు స్వచ్ఛ పక్వాడ కార్యక్రమంలో భాగంగా నిర్వహించి పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందించి మాట్లాడుతూ, విద్యార్థి దశలోనే పోటీల్లో వారి నైపుణ్యతను ప్రదర్శించి బహుమతులు అందుకోవడం సంతోషకరమైన విషయమాన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ రాజేశ్వర్, హెచ్ఎం శ్రీనివాస్, పాలిటెక్నిక్ కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ ఆనంద్ కుమార్, పర్యావరణ అధికారి హనుమాన్ గౌడ్, సీనియర్ పిఓ కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ తోటే అభివృద్ధి సాధ్యం

**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**



భారతీయ జనతా పార్టీ చేపట్టిన మహా జెన్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా ఇంటింటికీ బీజేపీ కార్యక్రమాన్ని పట్టణంలోని 170 కాలనీలో జిల్లా అధ్యక్షులు పాయల శంకర్ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదిలాబాద్ మున్సిపాలిటీ బ్రోకర్లకు అడ్డాగా మారిందన్నారు. అభివృద్ధి కేవలం ఎమ్మెల్యే కుటుంబంలోనే జరిగిందన్నారు. పట్టణంలోని మురికివాడల్లో కనీస వసతులు లేక ప్రజలు దుర్భరమైన జీవితాన్ని గడుపుతున్నారన్నారు. తెలంగాణలో కూడా అభివృద్ధి జరగాలంటే సంక్షేమ పథకాల పూర్తి స్థాయి లాభాన్ని తీసుకోవాలి అంటే భారతీయ జనతా పార్టీ గెలిపించాలన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా రిటైర్డ్ టీచర్ అధ్యక్షులు నల్ల రత్నాకర్‌రెడ్డి, జిల్లా పట్టణ నాయకులు పాల్గొన్నారు.

## పోడు భూములకు పట్టాల పంపిణి

**ఆసిఫాబాద్ రూరల్,ప్రభాతవార్త :**



పోడు భూములకు చెందిన పట్టాల పంపిణి కార్యక్రమాన్ని జడ్పి చైర్మన్ కోవలక్ష్మి జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. సోమవారం పట్టణంలోని స్థానిక ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఆసిఫాబాద్ మండలంలోఇన అర్హులైన 790 మంది లబ్దిదారులకు పట్టాల పంపిణి చేస్తున్నట్లు తెలిపారు. ఈ పట్లా పంపిణి కార్యక్రమాన్ని గత నెలలో సీఎం కేసిఆర్ ఆసిఫాబాద్ పర్యటనకు వచ్చినప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా ప్రారంభించినట్లు గుర్తు చేశారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం ఒక్కొక్కటిగా పూర్తి చేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి జడ్పిటిసి ఫోరం జిల్లా అధ్యక్షులు అరిగెల నాగేశ్వర్‌రావు, ఎంపిపి మల్లికార్జున్ యాదవ్, సింగిల్ విండో చైర్మన్ అలీబిన్ అహ్మద్, ఎంపిడిఓ శశికళ, ఎంపిడిఓ ప్రసాద్, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, అర్హులైన లబ్దిదారులు పాల్గొన్నారు.

ఆదిలాబాద్ వార్త

## రుయ్యాడి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలి

**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**



తలమడుగు మండలంలోని రుయ్యాడి గ్రామానికి బస్సు రాకపోకలు నిలిచిపోవడంతో పట్టణ ప్రాంతానికి వెళ్లే విద్యార్థులు, ప్రయివేట్ ఉద్యోగస్తులు, రైతులు అష్టకష్టాలు పడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న బీస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి కతేర్ల లక్ష్మణ్ యాదవ్, ఈవిషయాన్ని జిల్లా స్థాయి అధికారి అయిన రీజనల్ మేనేజర్ దృష్టికి తీసుకెళ్లి వినతి పత్రం ఇచ్చి గ్రామ ప్రజల సమస్య వెంటనే పరిష్కరించాలని కోరారు. దీనికి రీజినల్ మేనేజర్ సానుకూలంగా స్పందించారు. ఈకార్యక్రమంలో బీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మీకాంత్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పోడు పట్టాలిస్తామని రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చి మోసగించింది

### -మధుర కైతి లంబాడా రాష్ట్ర అధ్యక్షులు తాన్‌సింగ్ నాయక్

**ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:**



మధుర కైతి లంబడాలకు పోడు భూముల పట్టాలు ఇస్తామని హామీ ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం పోడు పట్టాలు ఇవ్వకుండా మోసగించిందని రాష్ట్ర మధుర కైతి లంబాడా రాష్ట్ర అధ్యక్షులు బాసి తన్సింగ్ నాయక్ ధ్వజమెత్తారు. సోమవారం ప్రెస్‌క్లబ్‌లో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం తొమ్మిది సంవత్సరాల నుంచి కైతి లంబాడాలకు ఏ ఒక్క హామీ నెరవేర్చలేదని మండిపడ్డారు. పోడు భూములు ఇవ్వడంలో పూర్తిగా విఫలమైందని, ధరణిలో మా వారికి ప్రత్యేక నష్టం జరిగిందని పేర్కొన్నారు. తొమ్మిది సంవత్సరాలలో ఏ ఒక్క హామీ నెరవేర్చని తరుణంలో మా సత్తా ఎంటో చూపిస్తామని సవాల్ విసిరారు. ఈసమావేశంలో బుద్దుసింగ్ చౌపాడి, నిదాన్సింగ్ పద్వల్, ఇందల్ సింగ్ సబ్లే పాల్గొన్నారు.

## ఐఐఐటికి ఎంపికైనమోడల్ స్కూల్ విద్యార్థిని

**ఆసిఫాబాద్ రూరల్,ప్రభాతవార్త :**



జిల్లా కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల (మోడల్ స్కూల్)కి చెందిన విద్యార్థిని ఆదిబా తెహ్రీబ్ బాసర ఐఐఐటికి ఎంపికైనట్లు ప్రిన్సిపల్ అబ్దుల్ ఖలీల్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అదిబా తెహ్రీమ్ 7 నుండి 10 వత రగతి వరకు మోడల్ స్కూల్‌లో చదివి పదో తరగతిలో 9.8 జీపీఏతో ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అదిబా తెహ్రీమ్‌ను ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్య కమిటి చైర్మన్ ప్రేమ్‌కుమార్, కమిటి సభ్యులు అభినందించారు.

# చెన్నూర్‌లో గుడిసెలు వేసుకున్న పేదల ఇండ్లకు పట్టాలు ఇవ్వాలి

-అక్రమ పట్టాలను వెంటనే రద్దు చేసి, నాయకులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలి

-ఫైళ్ల ఆశయ్య తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక రాష్ట్ర నాయకులు

-తెలంగాణ ప్రజా సంఘ్మాల పోరాట వేదిక ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు భారీ ధర్నా అనంతరం జిల్లా కలెక్టర్ వినతి పత్రం

మంచిర్యాల, ప్రభాతవార్త






తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సోమవారం రోజున మంచిర్యాల జిల్లా నస్పూర్ కలెక్టర్ కార్యాలయం ఎదుట భారీ ధార్న నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఫైళ్ల ఆశయ్య తెలంగాణ ప్రజాసంఘాల పోరాట వేదిక రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదు. పేదలకు ఇస్తా అన్న మూడు ఎకరాల భూమి డబుల్ బెడ్ రూమ్‌లు ఇండ్ల స్థలాలు, ఇంటి నిర్మాణానికి 5లక్షలు నేటికి ఇవ్వకపోవడం చిలా దారుణం. ఎక్కడ ప్రభుత్వ భూమి కనబితే అక్కడ అధికార పార్టీ నాయకులు కబ్జాలు చేస్తూ, అర్కమ నిర్మాణాలు చేపడుతున్నారు, కానీ పేదోడికి గజం భూమి ఇవ్వడానికి కూడా ప్రభుత్వానికి దొరకడం లేదా అని ప్రశ్నించారు..చెన్నూర్‌లోని బావురావుపేట శివారు సర్వే నెంబర్ 8లో ఉన్న ప్రభుత్వ భూమిని కొందరు భూ కబ్జాదారులు అక్రమ పట్టాలు చేసుకున్నారు. వాటిని వెటనే రద్దు చేయాలి. గుడిసెలు వేసుకున్న పేదల ఇండ్లకు ఇంటి పట్టాలు ఇవ్వాలి. సంకె రవి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ ప్రభుత్వం చెప్పిన ప్రకారం గృహలక్ష్మీ పథకానికి మూడు లక్షలు ఇస్తానని చెప్పిందో దానిని ఐదు లక్షలు చేస్తూ గుడిసెలు వేసుకున్న పేదలకు వర్తింపజేయాలి. రాష్ట్రంలో జిల్లాలో ఇల్లు లేని నిరుపేదలకు కేంద్ర ప్రభుత్వం ఇస్తానన్న 10లక్షలు రాష్ట్ర ప్రభుత్వం 5లక్షలు వెంటనే చెలించాలి. కోటపల్లి, చెన్నూరు, వేమనపల్లి, భీమారం, జైపూర్ కాళేశ్వరం బ్యాక్ వాటర్ ద్వారా నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకోవాలి. దుంపల రంజిత్ కుమార్ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ చెన్నూరులో గుడిసెలు వేసుకున్న పేదల పై భూకబ్జా దారులు రాత్రి, పగలు నిత్యం దాడులు చేస్తూ భయపెడుతున్నారు. దాడులు చేస్తున్న భూకబ్జా దారులపై వెంటనే చర్యలు తీసుకొని చట్టపంరగా కేసులు నమోదు చేసి, గుడిసెలు వేసుకున్న పేదలకు రక్షన కల్పించాలి. ఈ కార్యక్రమంలో కనగారపు అశోక్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి, దాసరి రాజేశ్వరి మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా అధ్యక్షురాలు, బోడెంకి చందు మత్స్యకనఆరుల సంఘం జిల్లా కార్యదర్శి, దుర్కే మోహన్ కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి, దాగం శ్రీకాంత్ ఎస్ఎఫఐ జిల్లా అధ్యక్షులు, గోమాస ప్రకాష్ సిఐటియూ జిల్లా ఉపాధ్యక్షులు, కే ప్రేమ్ కుమార్ డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు, పైరాల రాములు వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి, గోమాస అశోక్ సిపిఎం పార్టీ సర్పంచ్, రమేష్, భూదేవి ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు, రవి, తిరుపతి, అనిల్, కరీమా, సీఐటియు నాయకులు, ఎండి అవిజ్ చెన్నూర్ భూపోరాట కమిటీ నాయకులు, శ్రీనివాస్, నగేష్, రేణుక, మణి, సంధ్య, సమ్మక్క, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు అన్నదమ్ముల మృతి

- గతంలో మరణించిన తండ్రి నీలయ్య

కౌటాల,ప్రభాతవార్త :



అన్నదమ్ముల బంధం మరణంలోనూను వీడలేదు. బతుకుదెరువు కోసం కూలీ పనులు చేసుకుంటు జీవిస్తున్న అన్నదమ్ములు రోడ్డు ప్రమాదం రూపంలో మృత్యువాత పడ్డారు. వివరాల్లోకి వెలితే మండలంలోని వైగాం గ్రామ సమీపంలో సోమవారం మధ్యామ్నం జరగిన ప్రమాదంలో ఇద్దరు అన్నదమ్ములు మృతి చెందారు. బెజ్జూర్ మండలంలోని ముంజంపల్లి గ్రామానికి చెందిన బుర్రి వసంత్ (22), బుర్రి అనిల్(20)లు కౌటాల మండలంలోని వైగాం గ్రామ సమీపంలో ట్రాక్టర్ బోల్తా పడి మృతిచెందారు. విద్యుత్ మరమ్మత్తు పనులు చేసేందుకు గుడ్లబోరి నుండి వైగాం వైపుకు విద్యుత్ స్తంభాలు, ఇతర సామాగ్రిని ట్రాక్టర్‌లో వేసుకొని బుర్రి వసంత్, బుర్రి అనిల్, జంబుల శ్రీకాంత్‌లు వెళ్తుండగా ట్రాక్టర్ బోల్తా పడింది. ఈ ట్రాక్టర్‌ను బుర్రి అనిల్ నడుపుతుండగా అతని అన్న వసంత్ , మరో వ్యక్తి శ్రీకాంత్‌లు కూర్చుని ఉన్నారు. ఒక్కసారిగా ట్రాక్టర్ బోల్తా పడడంతో శ్రీకాంత్ బయట దునికి ప్రాణాలను కాపాడుకున్నాడు. కాగా ఈ ప్రమాదంలో వసంత్, అనిల్‌పై ట్రాక్టర్ ట్రాలీలో విద్యుత్ స్తంబాలు ఇద్దరు అన్నదమ్ములపై పడడంతో అన్నదమ్ములు ఇద్దరు అక్కడికక్కడే మృతిచెందారు. వీరి తండ్రి బుర్రి నీలయ్య 2008లో చెట్టుపై నుండి పడి మృతిచెందాడు. అప్పటి నుండి అన్నదమ్ములు ఇద్దరు కూలీ పనులు చేసుకుంటూ తల్లి చెల్లిని కుటుంబానికి సాదుతున్నారు. ఇద్దరు అన్నదమ్ములు ఒకే సారి మృతి చెందడంతో ఆ కుటుంబానికి దిక్కు లేకుండా అయింది. విషయం తెలుసుకున్న కౌటాల సీఐ సాదిక్ పాషా, ఎస్ఐ ప్రవీణ్‌కుమార్‌లు హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకుని గాయపడిన శ్రీకాంత్‌ను 108 అంబులెన్స్‌లో చికిత్స చిమిత్తం దవాఖానకు తరలించారు. రోడ్లపై పడి ఉన్న మృతదేహాలను అంబులెన్స్‌లో సిర్పూర్ (టి) సివిల్ దవాఖానకు తరలించారు. విషయాన్ని కుటుంభీకులకు సమాచారం అందించినట్లు , ప్రమాదవం తీరును దర్యాప్తు చేస్తున్నట్లు వారు తెలిపారు.

## అన్ని వర్గాల సంక్షేమమే బిఆర్ఎస్ ప్రభుత్వం లక్ష్యం

హాజీపూర్, ప్రభాతవార్త



కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంటా తెలంగాణ ప్రభుత్వం పని చేస్తుందని పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు బోర్లకుంట వెంకటేష్ నేత, ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు పేర్కొన్నారు. మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండలంలోని టికన్నపల్లిలో ఎమ్మెల్యే నిధుల నుంచి రూ.5లక్షలతో నిర్మించనున్న మున్నూరు కాను సంఘం భవిన నిర్మాణ పనులకు ఎంపీపీ మందపల్లి స్వర్ణలత-శ్రీనివాస్, స్థానిక నాయకులతో కలిసి శనివారం పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు బోర్లకుంట వెంకటేష్ నేత, ఎమ్మెల్యేకు మున్నురుకాపు మహిళు మంగళ హారతులతో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు సంఘం భవన నిర్మాణం కొరకు 3గంటల భూమిని విరాళంగా ఇచ్చిన పత్తి వెంకటేష్‌ను ఏంపీ ఎమ్మెల్యేలతో పాలు పలువురు అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రభుత్వం పెద్దఎత్తున నిధులు వెచ్చిస్తుందాన్నారు. మిషన్ కాకతీయ ద్వాఆర చెరువల మరమ్మత్తు పనులు, నూతన గ్రామ పంచాయతీలకు సొంత భవనం నిర్మాణాలకు నిధులు మంజూరు చేసామన్నారు. రైతు వేదికలు నిర్మించామని, ప్రతి గ్రామంలో ప్రకృతి వనాలు ఏర్పాటు చేసి మొక్కలు పెంచే కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మందపల్లి స్వర్ణలతశ్రీనివాస్, నడిపెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ నడిపెల్లి విజిత్ కుమార్ రావు, వైస్ ఎంపీపీ బేతు రమాదేవి, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ పుస్కుర్ శ్రీనివాస్ రావు, స్థానిక సర్పంచ్ రామటెంకి మల్లేశ్వరి-దుర్గయ్యా, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, ప్రధానకార్యదర్శి, సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

## భర్తకు సింగరేణి నౌకరి... భార్యకు తెల్లరేషన్ కార్డు

మందమర్రి, ప్రభాతవార్త

మందమర్రి పట్టణంలో అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఎంతోమంది సింగరేణి కార్మికులు వారి కుటుంబ సభ్యుల పేర్ల పైన తెల్లరేషన్ కార్డు కలిగి ఉన్నారు. వారు తెల్లరేషన్ కార్డును కలిగి ఉండడమే కాకుండా గవర్నమెంట్ పేదలకు ఇచ్చే సంక్షేమ పథకాలు పొందడంలో కూడా వారే ముందు వరుసలో ఉంటున్నారు. ఆర్థికంగా బాగుపడడం వలన అధికారులకు ఎందోకాలం లంచాలను ఇచ్చి మరి సంఓఏమ పథకాలను పొందుతున్నారని వారి వలన ఆర్థికంగా వెనకబడి ఉన్న నిరుపేదలు ఏలాంటి సంక్షేమ పథకాలు పొందలేక పోతున్నామని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. ముఖ్యంగా వీరంతా సబ్సిడి రుణాలను తీసుకోవడం సబ్సిడి పైన కార్లను పొందడం సబ్సిడి పైన ఐదు లక్షలు 10 లక్షల లోన్లు తీసుకోవడం వంటి పనులు చేస్తున్నారని ఈ వ్యవహారమంతా మున్సిపాలిటీ అధికారులకు తెలిసినప్పటికి కూడా వారిపైన చర్యలు తీసుకోవడం మానేసి వారికి కావలసిన సహాయ సహకారాలు అందిస్తున్నారని లంచాలకు అలవాటు పడిన అధికారులు చెన్నూర్ నియోజకవర్గం మందమర్రిలో దళిత బంధు ఎలా పొందాలో స్థానిక లీడర్లు అధికారులు వారికి తగు సూచనలు ఇస్తున్నారని గవర్నమెంటన సంక్షేమ పథాకలు పొందాలంటే లోకల్‌గా ఉన్న నాయకులు సపోర్టు ఉంటేనే గవర్నమెంట్ సంక్షేమ పథకాలు పొందవచ్చు అనే ఒక రకమైన ప్రచారాలు చేసి ప్రజలను భయభ్రాంతులకు గుర్తు చేస్తున్నారని గవర్నమెంట్ ప్రకటించిన సంక్షేమ పథకాలు ప్రజలు లేక పార్టీ కార్యకర్తలకు అనే సంసిద్ధంలో మందమర్రి ప్రజలు ఏమి చేయాలో తెలియని పరిస్థితిలో ఉన్నారు. డిగ్రి.పిజీలు చదివి మంచిర్యాల బట్టల షాపులో పనిచేస్తున్న మాకు ఇప్పటి వరకు ఏలాంటి సంక్షేమ పథకాలు అందలేదని మేము చేస్తున్న ఉద్యోగాలు మానేసి పార్టీ కార్యకర్తలు మారాలా వద్ద అనేది స్థానిక ఎమ్మెల్యే ఒకసారి ఆలోచించాలని మందమర్రి పట్టణం నుండి సుమారుగా 1500 మంది రోజు పొద్దున మంచిర్యాలల్లో ఉన్న హాస్పిటల్స్ బట్టల షాపులోల పనిచేస్తున్నామని కష్టపడి పనిచేసి వారికి కాకుండా మీ పార్టీ కార్యకర్తలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడం ఏమిటని గవర్నమెంట్ సంక్షేమ పథకాలు పారదర్శకంగా ఇవ్వాలని ప్రజలు కోరడమైనది.

## ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు

రామకృష్ణాపూర్, ప్రభాతవార్త





పురపరిధిలోని సూపర్ బజార్ ఏరిఆయలో ఉన్న షిరిడి సాయిబాబా మందిరం, రామాలయం ప్రాంతంలోని సద్గురు దత్త సాయి మహారాజ్ ఆధ్వర్యంలో సోమవారం దత్త సాయి పాఠం గురు పౌర్ణమి మహోత్సవం సందర్భంగా దత్తసాయి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక పూజలలో భాగంగా కాగడ హారతి, పంచామృతాభిషేకం, విష్ణు, లలిత సహస్రనామ పారాయణం, లక్ష్మీ గణపతి దత్తసాయి హోమం నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాద వినియోగం, అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రచార కార్యదర్శి దండు సదానందం కమిటీ సభ్యులు, చిలుముల కొమురయ్యా, బూర్ల పవన్ కుమార్, హరిప్రసాద్, జాడి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# అనర్హులకు డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపు

ఖానాపూర్, ప్రభాతవార్త :
ఖానాపూర్ పట్టణంలోని కొమురంభీం చౌరస్తాలో గల 110 ఎకరాల ప్రభుత్వ స్థలంలో రాష్ట్ర ప్రభుత్వం ఇళ్లులేని అర్హులైన పేదలకు డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్లను కేటాయించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఇళ్లను నిర్మించడం జరిగిందని, అందుకుగాను 708 మంది అర్హులంటూ సిద్ధం చేసిన జాబితాలో అనర్హులు ఉన్నారంటూ, లబ్ధిదారులు సోమవారం రోజున తహసిల్దార్ కార్యాలయంలో వినతిపత్రాన్ని అందించడం జరిగింది. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ గతంలో పలుమార్లు పేదలమంతా ఆందోళన చేయడంతో పాటు జిల్లా కలెక్టర్, స్థానిక నోడల్ అధికారులకు పట్టణ, మండల స్థాయి అధికారులకు అనేకసార్లు విన్నవించామన్నారు. మొదటి దశలో లక్కీడిప్‌లో ఎంపికైన వారు వారిలో కొంతమంది అనర్హులుగా



ఉన్నారని ఫిర్యాదు చేయడంతో పలువురిని తొలగించి, తిరిగి రెండో విడతలో లక్కీడిప్ జాబితాలో మరల చేర్చారని అన్నారు. తీసిన లక్కీడిప్‌లో అనేకమంది అనర్హులు ఉన్నారని అన్నారు. ఇళ్లులేక ఎంతో మంది పేదలు అద్దెలు చెల్లించలేక కుటుంబ పోషణ చేయలేని స్థితిలో ఉన్నారన్నారు,. ఈ సందర్భంగా బీజేపీ పట్టణ అధ్యక్షుడు నాయిని సంతోష్ మాట్లాడుతూ ఇంకా ఇళ్లురాని పేద లందరికీ సొంతింటి కళ నెరవేర్చాలని, వీరితో పాటు ఎంతో మంది ఇళ్ల భూములు ఉన్నవారు ఉద్యోగులకు సైతం ఇళ్లను కేటాయించి అసలు సిసలైన అర్హులకు అన్యాయం చేస్తున్నారన్నారు. ప్రస్తుతం ఎంపిక చేసిన 400 మంది జాబితాను జిల్లా అధికారులతో విచారణ చేయించి, అనర్హులను తొలగించాలన్నారు. తప్పుడు సర్వేలు చేసిన అధికారులపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలన్నారు. వెంటనే అర్హులకు ఇళ్లు కేటాయించాలని, లేనియెడల ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు నాయిని సంతోష్, సంచాల నారాయణ వర్మ, అమీర్‌ఖాన్, జరీనా బేగం, జావిద్, లబ్ధిదారులు తదితరులు ఉన్నారు.

# బాలికల, బాలుర హాస్టళ్లను ప్రారంభించండి

**– ఎస్ఎఫ్ఐ నిర్మల్ జిల్లా కమిటి ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతి**

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :
నర్సాపూర్(జి) మండల కేంద్రంలో బాలికల హాస్టల్‌ను, తానూర్ మండలం ఎల్వి గ్రామంలో బాలుర హాస్టళ్లను ప్రారంభించాలని ఎస్ఎఫ్ఐ నిర్మల్ జిల్లా కమిటి ఆధ్వర్యంలో సోమవారం రోజు జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డికి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కమిటి జిల్లా ఉపాధ్యక్షుడు నవీన్ మాట్లాడుతూ నిర్మల్ జిల్లాలో ఉన్నటువంటి నర్సాపూర్(జి) మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలలో బడుగు, బలహీన పేద విద్యార్థులకు చదువుకోవడానికి



చుట్టుపక్కల ఉన్న గ్రామాల నుంచి పేద విద్యార్థినిలు నడుచుకుంటూ వస్తున్నా రన్నారు. బాలికల హాస్టల్ ప్రారంభించడానికి మండల కేంద్రంలో అన్ని వసతులు కలిగిన బిల్డింగ్స్ ఉన్నాయని, మీ అనుమతితో ప్రారంభించాలని, అలాగే తానూర్ మండలం ఎల్వి గ్రామంలో బాలుర హాస్టల్ ప్రారంభించాలని గత అనేక సందర్భాల్లో అధికారులకు విన్నవించినా స్పందించలేదని, మారుమూల గ్రామాల నుంచి విద్యార్థులు చదువుకోవడానికి వస్తుంటారన్నారు. దీంతో విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతుందని పేర్కొన్నారు. తాము సహకరించి ఎల్వి గ్రామంలో, నర్సాపూర్(జి) మండల కేంద్రంలో వెంటనే హాస్టల్ ప్రారంభించి బడుగు, బలహీన పేద విద్యార్థులకు న్యాయం చేసినట్లు అవుతుందని, లేనిపక్షంలో కలెక్టర్ కార్యాలయం ఎదురుగా మహాధర్నాకు పిలుపునిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నిర్మల్ జిల్లా ఉపాధ్యక్షుడు నామ త్కార్ నవీన్, జిల్లా నాయకులు పరమేశ్వం పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజావాణి

**-జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్**

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త
ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో కృషి చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. సోమవారం జిల్లాలోని సమీకృత కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. బెల్లంపల్లి పట్టణంలోని నంబర్ 2 ఇంక్లైన్ బస్తీకి చెందిన తోటపల్లి రాజేశ్వర్ తాను తెలంగాణ ధూం–ధాం కళాకారుడిగా ఉద్యమంలో పని చేశానని, ప్రస్తుతం జీవనోపాధి చాలా కష్టంగా ఉందని, ఎస్.సి కార్పొరేషన్ ద్వారా 2వ విడత దళితబంధు పథకంలో అవకాశం కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకున్నారు. మందమర్రి మండల కేంద్రానికి చెందిన మేసినేని బుచ్చయ్య తనకు సారంగపల్లి గ్రామ శివారులో భూమి ఉందని, తాను పుట్టక నుండి ఇక్కడే నివసిస్తున్నానని, తనకు చెందిన భూమిని కొందరు సర్వే మార్చి దైర్జన్యంగా ఆక్రమించుకునేందుకు ప్రయత్నిస్తున్నారని, ఈ విషయమైన తనకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కాసిపేట మండలం పెద్దనపల్లి గ్రామానికి చెందిన కుందేల్ల వెంకటేష్ తాము వ్యవసాయంపై ఆధారపడి గ్రామ శివారులోని తమ భూమిలో పంటలు పండించుకుంటూ



జీవిస్తున్నామని, సింగరేణి రోడ్ల గురించి కొంత భూమి పోగా మిగతా భూమిలో వేరొకరు ఆక్రమించుకొని తమపై దౌర్జన్యం చేస్తున్నారని, తాము కోర్టు ఆశ్రయించి ఇంజక్షన్ ఆర్డర్ తెచ్చుకోవడం జరిగిందని, అయినప్పటికి వారు బెదిరింపులకు పాల్పడుతున్నారని, ఈ విషయమై న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కాసిపేట మండలం దేవాపూర్ గ్రామానికి చెందిన కోవ మాన్కు తనకు తాత ముత్తాతల నుండి వారసత్వంగా సంక్రమించిన భూమి వేరొకరు అక్రమంగా ఆక్రమించుకున్నారని, ఈ విషయంపై విచారణ జరిపి న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తూ అందజేశారు. కన్నెపల్లి మండలం పోలంపల్లి గ్రామానికి చెందిన అంకతి పోశయనయన, పెట్టెం భూమక్క, బాకం రామయ్యలు తమ దరఖాస్తులో తమకు గ్రామ శివారులో గల భూములను కొందరు అక్రమంగా ఆక్రమించుకొని పట్టాలు చేసుకున్నారని, ఇట్టి పట్టాలను రద్దు చేసి తమ పేరిట పట్టా చేయాలని కోరుతూ దరఖాస్తూ అందజేశారు. మంచిర్యాల పట్టణం గోపాల్‌వాడకు చెందిన పెద్ద కొము రయ్య తాను 1998లో సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం, మంచిర్యాల ద్వారా భూమి కొనుగోలు చేసిన సమయంలో అట్టి భూమిలోకి వెళ్లేందుకు దారి ఇచ్చారని, ఇప్పుడు అట్టి దారిని అక్రమంగా కబ్జా చేసి నా భూమిలోకి వెళ్లకుండా అడ్డుకుంటున్నారని, ఈ విషయమై న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తూ సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి దరఖాస్తును పరిశీలించి సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) బి.రాహుల్, ట్రైనీ కలెక్టర్ పి.గౌతమి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి నరేందర్, బెల్లంపల్లి ఆర్.డి.ఓ శ్యామలదేవి, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## నాగోబా దేవతకు ప్రత్యేక పూజలు చేసిన ఐటీడీఏ పీఓ, కలెక్టర్

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:



ఆదివాసీల ఆరాధ్య దైవం నాగోబాను సోమవారం నూతన ఐటీడీఏ పీఓ చాహత్ బాజ్ పయి, నిర్మల్ జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డిలు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మెస్రం వంశీయులు ఐటీడీఏ పీఓ చాహత్ బాజ్ పయి, నిర్మల్ జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డిని శాలువాతో సత్కరించారు. ఈకార్యక్రమంలో ఆలయ పీఠాదిపతి మెస్రం వెంకటరావు, ఆలయ కమిటీ చైర్మన్ మెస్రం తుకారాం, సర్పంచ్ రేణుక, నాగనాథ్; మెస్రం వంశీయులు పాల్గొన్నారు.

## అర్హులైన జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు కేటాయించాలి

**- జిల్లా కలెక్టర్‌ను కలిసిన జర్నలిస్టులు**

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



అర్హులైన జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు కేటాయించాలని ఆదిలాబాద్ జర్నలిస్టులు కోరారు. ఈవిషయమై సోమవారం కలెక్టరేట్‌లోని ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్‌ను కలిసి విన్నవించారు. జిల్లా కేంద్రంలో అనేక ఎండ్ల నుంచి సమాజహితమ పరమావధిగా పని చేస్తున్న జర్నలిస్టులకు సొంత ఇండ్లు లేవని, అద్దె ఇండ్లలో ఉంటూ జీవనం సాగిస్తున్నారన్నారు. రాష్ట్రంలోని ఖమ్మం, సిద్దిపేట, మహబూబ్ నగర్ తదితర చోట్ల అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు అందించారని , వాటి మాదిరిగానే ఆదిలాబాద్‌లోనూ అర్హులైన జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు అందించాలని కోరారు. ఈకార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు నూకల దేవేందర్; మెడపల్ల సురేష్, అల్కె అశోక్, వెంకటేష్; ఎరా సుధాకర్, సంద సురేష్; షేక్ మెయిన్, గోపి కృష్ణ, నీలేష్, మహేందర్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## ప్రయివేట్ పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:



అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రయివేట్ పాఠశాల యాజమాన్యంపైన చర్యలు తీసుకోవాలని భీం ఆర్మీ ఖానాపూర్ నియోజక వర్గ అధ్యక్షుడు పరత్వాగ్ దత్త డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని మండల విద్యాధికారి నారాయణకు భీం ఆర్మీ, బీఎస్పీ బీఎస్పీ, వంచిత్ బహుజన అఘాడి, దళిత సంఘాల ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో బీఎస్పీ మండల అధ్యక్షుడు పెందూర్ అంకుష్ వంచిత బహుజన అఘాడి మండల అధ్యక్షుడు సోన్ కాంబ్లే బాబా సాహెబ్, మానవ హక్కుల వేదిక జిల్లా అధ్యక్షుడు కాంబ్లే అతీష్, అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ కోశాధికారి కాంబ్లే సునీల్, నాయకులు కాంబ్లే విక్రమ్, అజయ్ పాల్గొన్నారు.